విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 23 నవంబర్, 2023 | 8 పేజీలు

గడువులోపు పూర్తి చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-పులివెందుల: నిర్దేశించిన గడువులోపు నిర్మాణపు పనులను పూర్తిచేయాలని కలెక్టర్ విజయ రామరాజు ఆదేశించారు. పులివెం దుల– కడప మార్గంలో నిర్మాణ దశలో ఉన్న వైద్య కళాశాలను బుధవారం ఆయన సంద ర్శించారు. అక్కడి వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీ లించారు. వచ్చే నెలలో వైద్య కళాశాల ను ప్రారంభించే అవకాశం ఉందని, ఈ లోపు నిర్మాణపు పనులను పూర్తిస్థాయిలో పూర్తిచేయాలని డి ఎం సి సంస్థ ప్రతినిధులకు ఆయన సూచించారు. ఆయన వెంట ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెడ్ డేవిడ్ తదితరులు ఉన్నారు.

బల్లి పడ్డ ఆహారం తిన్న విద్యార్థులు..

64 మంది చిన్నారులకు అస్వస్థత

- పట్టించుకోని ఉపాధ్యాయులు ..
- తల్లిదండ్రులే ఆసుపత్రికి తరలించిన వైనం
- టేకులపాలెం పాఠశాలలో ఘటన

విశాలాంధ్ర -మదనపల్లి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మదనపల్లి మండలం, టేకులపాలెం ఎంపియూపీ స్కూల్లో బుధవారం మధ్యాహ్నం బల్లి పడ్డ ఆహారం తిని 64 మంది చిన్నా రులకు తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. స్కూల్లోనే పిల్లలు వాంతులు వీరేచనాలు చేసుకుంటున్న, ఉపాధ్యాయులు పట్టించుకోక పోవడంతో సమాచారం అందుకున్న ఆ పసిపిల్లల తల్లిదండ్రులే ప్రయివేట్ వాహ నాల్లో జిల్లా ఆస్పత్రికి బాధిత చిన్నారులను తరలించారు. అదే సమయంలో ఆస్పత్రిలో డాక్టర్ల కొరతతో చిన్నారు లకు అరకొర వైద్యం అందించడంతో పిల్లల తల్లిదండ్రు లు ఆసుపత్రి వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి మండిపడ్డారు. ఆరు పదుల్లో

-2లో

రాజంపేట పార్లమెంట్..

టీడీపీ ఎంపీ అభ్యర్థి ఎవరు.!

- రానున్న ఎన్నికలు టీడీపీ, జనసేనకు ప్రతిష్టాత్మకమే
- తెలుగుదేశం పార్టీ తరుపున పోటీకి సిద్ధమవుతున్న ఆశావాహులు
- జనసేనకు ఏ నియోజ వర్గంలో అవకాశం లభిస్తుందో..!
- ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఇరుపార్టీ నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న ఎన్నికలు తెలుగు దేశం. జనసేన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. ఈ ఎన్నికలు చావోరేవోగా ఆ పార్టీలకు మారడంతో పార్టీ నేతలు పార్టీ పురోభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉంది. అలాగే జనసేన పార్టీకి ఏ నియోజకవర్గంలో అవకాశం లభిస్తుందో అన్న సందిగ్ధంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు ఉన్నారు.అసలు రాజంపేట ఎంపీ అభ్యర్థిగా టీడీపీ ఎవరిని రంగంలోకి దించుతుందో అన్న చర్చ జోరుగా సాగుతుంది. మొన్నటి వరకు ఎంపీ అభ్యర్థిగా గంటా నరహరి పేరు వినిపించింది. అయితే ఆయన ఎంపీ అభ్యర్థిగా కాకుండా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు నియోజకవర్గంలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకొని స్వతహాగా పార్టీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రానున్న ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఎవరు పోటీ చేస్తారనేది సర్వాత్ర ఉత్కంఠ రేపుతోంది. ఇప్పటివరకు తాను పోటీ చేస్తానని ఎవరు కూడా ఇంత వరకు ప్రకటనలు చేయలేదు. వేరే జిల్లాకు చెందిన పారిశ్రామిక వేత్తలను రంగంలోకి దించు తారా లేక జిల్లా నేతలను రంగంలోకి దించుతారా అన్న చర్చ పార్టీ శ్రేణుల నుంచి వినిపిస్తుంది. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తారన్న చర్చ సాగుతుంది.రానున్న 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు తెలుగుదేశం, జనసేన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఈనేపథ్యంలో రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి ఎవరో అన్న చర్చ జోరుగా సాగుతోంది. గతంలో చంద్రబాబు నాయుడు ఎంపీ అభ్యర్థిగా గంటా నరహరి పేరు ప్రకటించినప్పటికీ ఆయన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నట్లు రాజంపేటలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ తరపున పోటీ చేస్తామని ఎ ఒక్కరు ఇంత వరకు ప్రకటించిన దాఖలాలు కన్పించడం లేదు. దీంతో తెలుగుదేశం పార్టీ తరపున మాత్రం ఎంపీ అభ్యర్థి పేరే తెరపైకి రాని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా

-2లో

సెలవుపై వెళ్లండి..!

- అవినీతి ఆరోపణలపై చైర్మన్ ఫైర్
- వెళ్లకపోతే..కలెక్టర్‌కు సరెండ్ చేస్తాం
- కమీషనర్‌పై 'హర్షవర్ధన్' ఆగ్రహం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు పొందిన ఎర్రగుంట్ల పురపాలిక అభివృద్ధిలో ఆశించిన మేరకు ముందడుగు పడకపోవడం వెనుక పురపాలిక యంత్రాంగం, ముఖ్యం గా కమీషనర్ అనుసరి స్తున్న విధానాలే కారణమన్న అపప్రద బలంగా ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి కమీషనర్ పగడాల జగన్నాథ్‌ను తన ఛాంబరులోకి పిలిపించుకొని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఓ దశలో వెంటనే సెలవుపై వెళ్లిపోతారా లేక జిల్లా కలెక్టర్‌కు సరెండ్ చేయాలా అంటూ చైర్మన్ మండిపడినట్లు తెలిసింది. మంగళ వారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువు రు కౌన్సిలర్లు పందుల నియంత్రణలో కమీష నర్ విఫలం కావడం వెనుక అవినీతి దాగి ఉందని ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. పందుల యజమానుల ద్వారా కొంత మొత్తాన్ని కమీషనర్ పుచ్చుకున్నట్లు వారు ఆరోపించడం, గతంలో కూడా పలు విషయాలలో కమీషనర్ చేతివాటం ప్రదర్శించినట్లు కౌన్సిలర్లు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇటీవల కోతుల బెడదపై పలువురు మహిళలు వైసీపీ కార్యాలయం చేరుకొని సాక్షాత్తు ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఘటన కూడా ఉంది. అయితే ఈ సమస్యలకు పరిష్కారం చూపకుండా ప్రజాప్రతినిధులకు దాటవేత సమాధానాలతో కాలయాపన చేస్తుండడంతో వారి నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక్కడి యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారంపై శ్రద్ద మాని వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగానే తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులలో చిన్నపాటి అభివృద్ధి పనులు కూడా చేపట్టలేక పోతు న్నామని కౌన్సిలర్లు బహిరం గంగానే ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరుపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పందిం చినట్లు తెలిసింది. ఆ మేరకు చైర్మన్ హర్ష వర్ధన్‌రెడ్డితో పురపాలిక వ్యవహారాలపై ఆరా తీసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి కమీషనర్‌పై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఆగ్రహించినట్లు తెలిసింది. సెలవుపై వెళ్లని పక్షంలో తాము తీసుకోబోయే నిర్ణయాలు కఠినంగా ఉంటా యని చైర్మన్ తేల్చిచెప్పినట్లు సమాచారం.

పందులపై ఫిర్యాదు: విచ్చలవిడిగా సంచరి స్తున్న పందుల కారణంగా ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురై గాయాల పాలయ్యానని సున్నపురాళ్లపల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి బుధవారం చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ స్పందిస్తూ పందుల నియంత్రణకు అవసరమైన చర్యలు ప్రారంభంకానున్నాయని భరోసా ఇచ్చారు.

క్యాన్సర్, మెంటల్ హెల్త్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు

సూపరింటెండెంట్ల నియామకం

సీఎం చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధం

విశాలాంధ్ర -కడప : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) ప్రాంగాణంలో నిర్మాణాలు పూర్తి చేసుకొని త్వరలో ప్రారంభానికి సిద్ధమైన డాక్టర్ వై.ఎస్సార్ క్యాన్సర్ కేర్ సెంటర్, ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు సూపరింటెండెంట్లను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. సూపర్ స్పెషాలిటీ మెడికల్ సూపరింటెండెంట్‌గా ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్ జి.ఎం.సి, డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, కయాన్సర్ కేర్ సెంటర్ మెడికల్ సూపరింటెండెంట్ గా డాక్టర్ టి వాణి ప్రొఫెసర్ సర్జరీ, ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ హెల్త్ మెడికల్ సూపరింటెండెంట్ గ అసోసియేట్ ప్రొఫెసర్ సైకాలజీ డాక్టర్ వెంకట రాముడు ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసింది. నియమితులైన సూపరింటెం డ్లు వెంటనే విధుల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లోపేర్కొన్నారు.ఇప్పటికే పురీర్తి అయిన భవనాలను ఏ.పి.ఎం.ఎస్.ఐ..డి.సి ద్వారా స్వాధీనం చేసుకు న్నారు. అలాగే అవసరమైన వైద్య పరికరాలు, ఫర్నీచర్ ను సమకూర్చారు., జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా రిక్రూట్ మెంట్ చేసేందుకు సిద్దంగా వున్నామని తొందరగా పూర్తి చేయనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో తెలిపారు. ఆసుపత్రులు ప్రారంభించే లోపల మందులు, టాబ్ లెట్లు, సూదులు అన్ని సిద్దంగా వుంచ నున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాంట్రాక్టర్ తో శానిటరీ సిబ్బంది, సెక్యూరిటీ ఫెస్ట్ కంట్రోల్, ల్యాండ్రీ

-2లో

మహిళల నిరసన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఇరువురు మహిళలు ఇంటి నిర్మాణం కోసం బుధవారం స్థానిక హౌసింగ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం కోసం తాము ఏడు నెలల క్రితం చెరి రూ.35వేలు మొత్తం రూ.70 వేలు చెల్లిం చామన్నారు. కానీ ఇంత వరకు ఇంటి నిర్మాణం చేపట్టలేద న్నారు. ఈ విషయమై తాము మున్సిపల్ కమిషనరును అడుగ్గా హౌసింగ్ అధికారులను అడగమని చెప్పారన్నారు. హౌసింగ్ అధికారులు తమకు డబ్బులు చెల్లించలేదని కావాలంటే కమిషనరును అడగమని ఇరువురు ఒకరిపై ఒకరు నెపం వేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి నియోజక వర్గం పులివెందుల పట్టణంలోనే ఇంటి నిర్మాణాలు ఇలా ఉంటే తామ ఎమరికి చెప్పుకోవాలని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తమకు వెంటనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని వారు కోరారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలో ఈనెల 23వ తేదీ నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ పిలుపునిచ్చారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను అన్ని ప్రభుత్వాలు ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపయోగించు కున్నాయని, వారికి అరకొర పదవులు తక్కువ నిధులు కేటాయించి అన్యాయం చేసయన్నారు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు తన ప్రభుత్వంలో అగ్ర ప్రాధాన్యం కల్పించారన్నారు. కీలక పదవులన్నీ వారికే ఇచ్చారని 25 మంది మంత్రుల్లో 75% అనగా 17 మంత్రి పదవులు ఆ వర్గాలకే ఇచ్చారన్నారు. నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో 50% రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేశారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎంతో లబ్ధి చేకూరింది అన్నారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడానికే సామాజిక సాధికార బస్సుయాత్ర నిర్వహిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

.. సూపరింటెండెంట్ల నియామకం

(మొదటి పేజీ తరువాయి) సర్వీసెస్ స్టాఫ్ ను నియమించేందుకు ఒప్పందం కుదరింది. ఈ ఆసుపత్రులు ప్రారంభానికి సిద్ధమయ్యాయి. ప్రారంభం అయిన వెంటనే రోగులకు వైద్య సేవలు అందనున్నాయి. సమైఖ్య ఆంధ్ర ప్రదేశ్‌లో హైదరాబాద్, విశాఖపట్నంలలో మాత్రమే మానసిక వైద్యశాలలు వుండేవి. రాష్ట్ర విభజన అనంతరం ఒక్క విశాఖపట్నంలోనే మానసిక వైద్య శాల వుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కడప సర్వజన ఆసుపత్రిలోడాక్టర్ వై.ఎస్సార్ క్యాన్సర్ కేర్ సెంటర్, ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టింది. రూ.60.51కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, రూ.39.06 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి, రూ.17.63 కోట్లతో మానసిక ఆసుపత్రి భవనాల నిర్మాణాలు చేపట్టారు. ఈ ఆసు పత్రులు నిర్మాణాలు ఇప్పిటకే పూర్తి అయ్యాయి. డిసెంబరు లో ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రానున్నారు. ఆ సమయంలో సీఎం చేతుల మీదుగా ఆసుపత్రులు ప్రారంభించనున్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో గాడిదలవంక పూడికతీత

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చిన్న చెప్పాలి సమీపంలో ఉన్నగాడిదల వంక పూడి తీత కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 30 సంవత్సరాలు నుండి పూడికతీత కార్యక్రమం నిర్వహించకపోగా ఆ గ్రామస్తులు ఇటువంటి జరిగిన గడప గడప కార్యక్రమంలో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అందులో భాగంగా ఆయన స్పందించి రూ.నాలుగు లక్షలతో పూడిక తీత కార్యక్రమాన్ని నిర్వహించారు.

పేదల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి: చైర్మన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధ న్‌రెడ్డి అన్నారు. స్థానిక 2వ సచివాలయం పరిధిలో బుధవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం వలన పేద ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యాయని గుర్తు చేశారు. విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి, మహిళాభివృద్ధికి పెద్ద పీట వేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. జగనే మరోమారు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని గుర్తుకు తెచ్చారు. వైఎస్ జగన్‌కు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, కౌన్సిలర్ భాస్కర్, సీనియర్ నాయకులు వర్రా డేవిడ్, సూర్యనారాయణరెడ్డి, కమీషనర్ జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, సచివాలయ ఉద్యోగు లు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

నూతనంగా రెండు ఆలయాలకు భూమి పూజ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సుండుపల్లె : సుం డుపల్లి మండలం గుండ్ల పల్లి గ్రామం హరిజన వాడలో రామాలయం తో పాటు కేతిరెడ్డిగారిపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయల నిర్మాణాలకు రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. గుడుల నిర్మాణానికి ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి సహకారంతో టీటీడీ తిరుపతి తిరుమల దేవస్థానం సౌజన్యంతో పది లక్షల రూపాయలతో రామాలయా న్ని మరో 10 లక్షల రూపాయలతో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణాలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి మాట్లా డుతూ ఆ దేవదేవుని వెంకటేశ్వరస్వామి ఆశీస్సు లు, శ్రీరాముల వారి ఆశీస్సు లు సుండుపల్లి మండల ప్రజలను, గుండ్లపల్లి హరిజనవాడ ప్రజలకు, కేతిరెడ్డిగారిపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, జడ్పిటిసి ఇస్మాయిల్, కన్వీనర్ రామస్వామి రెడ్డి, మండల వైసీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, శివారెడ్డి, బాబు రెడ్డి, బాబు రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, చింటూ, కృష్ణమోహన్ రెడ్డి, గుండ్లపల్లి హరిజనవాడ ప్రజలు, కేతిరెడ్డిగారి పల్లి ప్రజలు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి ఎవరు?

(మొదటి పేజీ తరువాయి) రాజంపేట పార్లమెంటు పరిధిలో రాయచోటి, రైల్వేకోడూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి, పుంగనూరు నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో ఉన్నటు వంటి అభ్యర్థులు పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నప్పటికి రాజంపేట పార్ల మెంటు అభ్యర్థి ఎంపికపై స్పష్టత లేకపోవడంతో వారందరు ఆందోళన చెందుతున్న ట్లు తెలుస్తుంది. తెలుగుదేశం పార్టీ తరపున మాత్రం ఎంపి అభ్యర్తి ప్రకటన లేకపోవడంతో కేవలం ఇంఛార్జులే ప్రధాన భూమిక పోషించాల్సిన పరిస్థితి నెలకొంది. 2019 సంవత్సరంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున డీకే సత్యవతి పోటీ చేసి ఓటమి చవి చూశారు. అంతటి ఆర్థిక అంగబలాలు ఉన్న నేతలు తెలుగు దేశం పార్టీకి కావాల్సిన అవసరం ఎంతైనా చెప్పడం లో సందేహం లేదు. అధికార పార్టీ వైయస్సార్సీపి సిట్టింగ్ ఎంపీని ఢీ కొనాలంటే తెలుగుదేశం పార్టీ జిల్లాకి చెందిన నేతలను దించుతుందా లేక ఇతర జిల్లాలకు చెందిన పారిశ్రామిక వేత్తలను రంగంలోకి దించుతారా లేదా అన్న చర్చ పార్టీ వర్గాల నుండి వినిపిస్తుంది. కాగా తెలుగుదేశం పార్టీ తరపున కొత్తవారిని ఎన్నికల భరిలోకి దించుతారన్న చర్చ పార్టీ శ్రేణుల నుండి వ్యక్తమవుతోంది. రానున్న ఎన్నికలు కీలకం కావడంతో తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ యువగళం పేరుతో జిల్లాలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రల ను తెలుగుదేశం పార్టీకి చెందిన ఇంఛార్జులు పూర్తి స్థాయిలో విజయవంతం చేశారు. పాదయాత్ర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి పార్టీ శ్రేణులను బలోపేతం చేశారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బయటికి రావడంతో టిడిపి నేతల్లో జోష్ మొదలైంది. మొత్తం మీద రానున్న ఎన్నికలు కీలకం కానున్న నేపథ్యంలో జనసేన, టిడిపిలు పొత్తతో ముందుకు సాగనున్నాయి. ఈనేపథ్యంలో ఏ నియోజకవర్గం జనసేనకు కేటాయిస్తారోనన్న ఆందోళనలో ప్రస్తుత ఇంఛార్జులు ఉన్నట్లు తెలుస్తుంది. మొత్తం మీద రాజంపేట ఎంపి అభ్యర్థిని ప్రకటిస్తే అయన ఆనియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించి పార్టీ పురోభివృద్ధికి కృషి చేసే అవకాశాలు ఉంటాయని పార్టీ శ్రేణులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

64 మంది చిన్నారులకు అస్వస్థత

(మొదటిపేజీ తరువాయి) పిల్లలు ఆస్పత్రికి ఒక్కసారిగా రావడంతో మంచానికి ఐదు నుంచి పది మందిని చిన్నారులను కుక్కి సిబ్బంది వైద్యం చేశారు. బల్లి పడ్డ ఆహారం తిని 64 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థత అయిందని తెలుసుకున్న ఆర్డీఓ మురళి, డీఎస్పీ కేశప్ప, తాలూకా సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ సుధాకర్, ఎంఈఓ రాజగోపాల్ వెంటనే జిల్లా ఆసుపత్రికి వారికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా చిన్నారులను దగ్గరుండి పర్యవేక్షించి పరిస్థితి ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ వచ్చారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వైద్య సిబ్బందిని మరికొంత మందిని ఆస్పత్రికి రప్పించి సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణహాని నుండి బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పడంతో పిల్లల తల్లిదండ్రులు, అధికారులు ఊపిరి పించుకున్నారు. కాగా ఆస్పత్రిలో విద్యార్థులు ఒక వైపు వారి పిల్లల తల్లిదండ్రులు బంధువులు సిబ్బంది మరోవైపు సుమారు మూడు గంటల పాటు గందరగోళ వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.

బల్లి పడ్డ ఆహారం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురి య్యారని తెలుసుకున్న ప్రజాప్రతినిధులు బీజేపీ, టిడిపి, వైసిపి, కాంగ్రెస్ నేతలు పిల్లల ఆరోగ్య పరిస్థి తులను తెలుసుకోవడానికి ఆసుపత్రికి క్యూ కట్టా రు. ఎటికేలకు ఎవరికి ఎలాంటి ప్రమాదము జరగ కపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మాధవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ తప్పిదం వల్ల జరిగిందని, బాధ్యులైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వంట ఏజెన్సీ ని రద్దు చేసి మరొకరికి అప్పగించాలని డిమాండ్ చేశారు.

ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంత అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించిన ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డికి ఘన సన్మానం లభించింది. ఇటీవల ఆయన విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం ఐఎఎస్ స్థాయి పదోన్నతి కల్పించింది. ఈ నేపథ్యంలో స్థానిక ఓఎస్డీ కార్యాలయంలో బుధవారం స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఉచిత ఉపాధ్యా య బృందం ఆధ్వర్యంలో అనిల్‌కుమార్‌రెడ్డిని దుశ్శాలు వతో సత్కరించారు. రాజు మాట్లాడుతూ పులివెందుల ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేందుకు శ్రమించారన్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. భవిష్య త్‌లో అనిల్ కుమారెడ్డి మరిన్ని పదోన్నతులు లభించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డ, రామకృష్ణయ్య,మహేశ్వరరెడ్డి, సేవా సమితి పట్టణ అధ్యక్షుడు రఫీ, హరీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకువ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్ఛంద సంస్థ మరియు జై భీమ్ మాల మహా సేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నవంబర్ 26 న భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం ను పురస్కరించుకుని భారత రాజ్యాంగం... అంబేద్కర్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో పదవ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చు. అలాగే 6 వ తరగతి నుంచి 10 వ తరగతి వారు అంబేద్కర్ జీవిత చరిత్ర పై వ్యాస రచన పోటీలు ఉంటాయి. ఆసక్తి కలిగిన విద్యార్థులు 99669 60098 నెంబర్‌కు వాట్స్ అప్ ద్వారా తమ వివరాలు పంపగలరు బాగా ప్రతిభ కనపరచిన వారికి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు , సర్టిఫికేట్ అందజేస్తామన్నారు.

ప్రజా సేవలో ఎల్లప్పుడు ముందువుంటాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా జిల్లా పీలేరు కి చెందిన పరమేశ్వరి అనే గర్భిణి స్త్రీకి రక్త కణాలు అవసరము గాక ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించగా రాయచోటి మున్సిపాలిటీ సిబ్బంది నవీన్ గారిచే చే అత్యవసర పరిస్థితుల్లో రక్తదానము హెల్పింగ్ హాండ్స్ ఇండియా చైర్మన్ నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ చేయించినారు. నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. రక్త కణాలు చేసిన రియల్ హీరో నవీన్ రక్తదాతకి కుటుంబ సభ్యులు హృదయ పౌరవక ధన్య వాధాలు తెలిపారు.

ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు మరియు తిరుపతి జిల్లాలలోని పర్యాటక రంగంలో ఉత్తమ పర్యాటక ప్రాంతాల ఎంపిక కు గాను 2024 ఏడాదికి పర్యాటక మంత్రిత్వ శాఖ దరఖాస్తుల ద్వారా ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పైన తెలిపిన జిల్లాలలోని వ్యవసాయ పర్యాటకం, బాధ్యతాయుత పర్యాటకం, వారసత్వ పర్యాటకం, కళాఖండాలు, శక్తివంతమైన గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, ఆరోగ్య రంగాలకు సంబంధించిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్ పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తులను వెబ్సైట్ ద్వారా దరఖాస్తును డౌన్లోడ్ చేసుకొని పూర్తి చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు.

క్షుద్ర పూజల పేరుతో మోసం

500గ్రాముల బంగారు నగలు నగదుతో ఉడాయించిన కిలాడి లేడి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : క్షుద్రపూజల పేరుతో మాయమాటలు చెప్పి మహిళ వద్ద నుంచి ఓ మహిళ 500 గ్రాముల బంగారు నగలతో ఉడాయించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని బిస్మిల్లా నగర్ లో నివసించే ఎస్ గులాబ్ జాస్ అనే మహిళ అతని కుమారుని కి అనారోగ్యంగా ఉండడంతో చదువుపై శ్రద్ధ చూపడం లేదని దిగులు చెందుతున్న సమయంలో సమీప బంధువుఅయినా ఓ మహిళ నాకు తెలిసిన ఓ మంత్రగత్తే ఉందని ఆమెను ఇంటికి పిలిపిస్తామని మి సమస్యలు తీరిపోతాయని చెప్పడంతో మంత్రగత్య అయినటు వంటి చిప్పగిరి సైదా నరిదా సుల్తాన్ అను మహిళ మా ఇంటికి వచ్చి నీ కొడుకు కు దెయ్యం పట్టిందని అందుకే పిల్లవాడు అనారోగ్యంతో ఉంటున్నాడని, శాంతి పూజలు చేయాలని నమ్మ బలికించిందని నిజమేనని నమ్మి ఆమె తో పూజలు చేయించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈక్రమంలో శుద్ధి పూజలు నిర్వహించి ఇంట్లో ఉన్న బంగారు నగలను కూడా పూజలో ఉంచి శుద్ధి చేయాలని చెప్పడంతో ఆమె తన వద్ద ఉన్న 500 గ్రాముల బంగారు మరియు నగదును మూట కట్టి

బంగారాన్ని శుద్ధి చేయాలంటూ మా ఇంటి బయట నిలబడి ఉన్న తన భర్త. మహమ్మద్ జమాలుల్లా వద్దకు వెళ్లి తిరిగి లోపలికి వచ్చి బీరువాలో బంగారు నగల మూట ఉంచినట్లు నమ్మబలికిది నీ బంగారు మరియు నగదు ను శుద్ధి చేసి బీరువాలో ఉంచానని వాటిని నాలుగు నెలల వరకు ముట్ట కుండా చూసుకోవాలని ఒకవేళ ముట్టితే నీ కొడు కు ప్రాణం పోతుందని చెప్పడంతో తన కొడుకుకు ఏమైనా అవుతుందేమో అనే భయంతో ఈ విషయాన్ని ఇంటిలోని కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా గోప్యంగా ఉంచింది ఈ విషయాన్ని ఆలస్యంగా గ్రహించిన కుటుంబ సభ్యులు ఇంట్లోని బీరువాలో గల మూటను విప్పి చూడగా అందులో నగలు లేవు అందులో టెంకాయ నోట్ల ఆకారంలో ఉన్న కాగితాలు ఉండడంతో తాము మోసపోయి నట్లు గ్రహించామని గులాబ్ జాస్ ఆవేదన వ్యక్తం చేసి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె తెలిపింది. ఈ కార్యక్రమంలో డీఎంకే విద్యార్థి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు వలసిగాండ్ల సుబ్బరాయుడు, సామాజిక కార్యకర్త హమీద్, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి మైనుద్దీన్ పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో మంగళవారం రాత్రి ఓ షాపు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్ బుడిగి శివయ్య, వైసిపి నాయకులు ఎకగ్రీవ ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ట్రేడ్ యూనియన్ నాయకులు కొప్పల శంకరయ్య,రజక సంఘం నాయకులు పెనుగొండ సుబ్బ రాయుడు, పోలీసులు కలసి శవ పంచనామా చేసి అనంతరం ఆనాథ మృతదేహాన్ని శ్మశాన వాటికకు తీసుకెళ్లి సాంప్రదాయ బద్దంగా అంత్యక్రియలు జరిపి మానవత్వం చాటుకున్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర- రామాపురం : మండల కేంద్రం లోని శ్రీ హరిహర ఆలయంలో గత 20 రోజుల నుంచి దీక్షలు పూజలు చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు బుధవారం నీలకంఠారావు పేట చెందిన సెల్ పాయింట్ యజమాని ముస్లిం నాయకుడు ఎస్ జాఫర్ ఖాన్. కతీఫ్ బేగ్ లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు ఎంత పవిత్రంగా నిత్యం భక్తి భావాలతో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం మాకెంతో సంతోషంగా ఉందని వారు అన్నారు. ప్రతి ఒక్కరూ లో భక్తి భక్తి భావం కలిగి ఉండాలని అన్నారు. . 40 రోజుల తర్వాత అయ్యప్ప స్వామి భక్తులు స్వామి వద్దకు బయలుదేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షులు మహబూబ్ బాషా శ్రీనివాస్ యాదవ్ పాపు యాదవ్ చాన్ బాషా పాల్గొన్నారు.

చోరీ కేసులో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులోని శివుని మాన్యం వీధిలో ఈనెల 19వ తేదీన జరిగిన చోరీ కేసులో పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శివుని మాన్యం వీధిలో ఉన్న ముద్దం శ్రీదేవి భర్త సుబ్బరామయ్య అనే మహిళ ఇంటి కింది పోర్షన్ లో నివాసం ఉంటున్న హుస్సేన్ భాష కుమారుడు మహబూబ్ హుస్సేన్, అతని మేనల్లుడు షేక్ ఆఫన్, ఎల్లాల చంద్రమోహన్ అనే ముగ్గురు ముద్దం శ్రీదేవి ఊరు వెళ్లిన సమయంలో ఇంటి తాళాన్ని కోసి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న 15 తులాల బంగారు ఆభరణాలు, 30 వేల రూపాయల నగదును చోరీ చేశారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 15 తులాల బంగారం, ఒక మోటారు బైక్ను స్వాధీనం చేసుకున్నారు. చోరీకి గురైన మొత్తం రూ. 9 .80 లక్షలకు గాను,రూ.9.60 లక్షలను రికవరీ చేశారు.

గణపతి హోమం ప్రారంభం

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : భక్తుల సుఖసంతోషాల కోసం గణపతి హెూమం ప్రారంభం చేశామని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రంగసముద్రం పంచాయతీ రెడ్డినగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో గణపతి హెూమం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రవి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి బుధవారం గణపతి హెూమం అత్యంత పవిత్రంగా, శాస్త్రృత్తంగా నిర్వహించబడుతుందన్నారు. భక్తులు రూ 2000 రూపాయలు కడితే సంవత్సరం మొత్తం ప్రతి బుధవారం గణపతి హెూమం వారి గోత్రనామాలతో నిర్వహించబడుతుందన్నారు. మొదటి బుధవారం హెూమంలో పాల్గొన్నవారు దియ్యాల శ్రీనివాసులు (ప్రగతి) దంపతులు, కాకర్ల బాలుడు దంపతులు, పుల్లారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తా గిరిప్రణిత్ రెడ్డి, బయన నాగేందర్ రెడ్డి, పెద్దిరెడ్డి నరసింహారెడ్డి భక్తాదులు పాల్గొన్నారు. హెూమం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

ప్రజల అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- చెన్నూరు : ప్రజల అవసరాలను తీర్చేందుకే ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే జగన్ మళ్ళీ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు సికె దిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజుల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలం లోని బలసింగాయ పల్లి సచివాలయ పరిధిలో జగన్ మళ్లీ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యువనేత నరేన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, అలాంటి కార్యక్రమాలు ప్రతి నెల చేపడుతున్నా మన్నారు. . ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, యువ నాయకులు పి రఘురామిరెడ్డి, కృష్ణారెడ్డి, కొండపేట సర్పంచ్ చంద్ర యాదవ్, బిసి యువ నాయకులను నిత్య పూజయ్య, నీలం శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు భాగ్యమ్మ, సాయికుమార్ రెడ్డి, అధికారులు ఈవోపీఆర్డి సురేష్ బాబు, ఏపీఎం గంగాధర్, పాల్గొన్నారు.

మెప్మా అధికారుల తీరు మార్చుకోవాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా లో కొంతమంది అధికారులు అధికార పార్టీ నాయకుల మాటలు వినలేదని ఆర్పీలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే లక్షల రూపాయలు దుర్వి నియోగమైనయాని డొంకతిరుగుడుగా తొలగిం చేం దుకు కుట్ర పన్నుతున్నారని అలాంటి విధానాలకు స్వస్తి పలకాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఏఐటి యుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె సి.బాదుల్లా తెలిపారు. బుధవారం హెూచిమిన్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాదుల్లా మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిరు ఉద్యోగుల పైన జిల్లాలో అధికార పార్టీ నాయకులు ఆగడాలు ఎక్కువయ్యాని తమ పార్టీ నాయకులు మాటలు వినడం లేదని 3వ,50వ డివిజన్స్ పరిధిలోని అర్పిల ఆన్లైన్ సేవలు నిలుపుదల చేసిన ఘటనలు బయటపడ్డాయని తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో ఒక సర్పంచ్ తన మాట వినలేదని ఆర్పి పైన లక్షల రూపాయల దుర్వినియోగం అయ్యాయని అధికారులు తీసివేయాలని సిఫారసు చేస్తే డ్వాక్రా గ్రూపులోని మహిళలు సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కి తొలగించవద్దని విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. ఇష్ట రాజ్యాంగా నిబంధనలకు విరుద్ధంగా ఆర్పిలను, యానిమేటర్స్ తొలగిస్తే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పి.సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి కే.లింగన్నలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే వైసీపీ గెలుపునకు నాంది



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా 98శాతం ప్రభుత్వసంక్షేమ పథకాలను అమలుచేసిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అని మండల అధ్యక్షులు వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం డిరసవంచ పంచాయతీలో రాష్ట్రానికి జగన్ మళ్లీ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైకాపా మండల అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ అమీర్‌బాష ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో భాగంగా నవరత్నాల్లో భాగంగానే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో నవరత్నాలను ప్రకటించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెట్టిందని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ ఇచ్చిన హామీలు 98శాతం అమలుచేశారన్నారు. మళ్లీ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, వైకాపా మండల కన్వీనర్ రాజానాయుడు, మైదుకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ భర్త మణ్ణెం శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు, వైకాపా నాయకురాలు పాల్గొన్నారు.

ఏపి క్యాస్ట్ సర్వే

విశాలాంధ్ర - వీరబల్లి : స్థానిక ఎంపీడీఓ ఆఫీస్‌లొ ఈ దినం ఎంపీడీఓ మల్లీశ్వరి అధ్యక్షతన వాలంటీర్లకు మరియు సెక్రటరీలకు క్యాస్ట్ మరియు ఇతరత్ర అంశాలపై రెండు గంటల పాటు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. సమగ్రంగా ఎలా సర్వే చేయాలి అనేంశం పై లోతుగా వివరించడం జరిగింది. మండలంలో 12 పంచాయతీలకుగాను వాలంట రీలు మరియు రెవిన్యూ సెక్రటరీలు పంచా యతీ సెక్రటరీలు సచివాలయ పోలీస్ లు హాజరైయ్యారు.ఈ సంద ర్భంగా ఎంపీడీఓ మరియు తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టత్మా కంగా తీసుకున్న ఈసర్వే దిగ్విజయంగా పూర్తిచేయాలి. అందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలొ ఎంపీడీఓ మల్లీశ్వరి తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి డీటీ నారాయణ స్వామి ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

డిఎస్పిని కలిసిన రంగయ్య, గురుస్వామి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప డిఎస్పి షరీఫ్‌ను మర్యాద పూర్వకంగా కడప జిల్లా నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్య, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెత్తూరు గురుస్వామి తమ సమస్యలు గురించి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్లిళ్లు ఫంక్షన్లకు వాయి ద్య కళాకారు లు రాత్రిపూట వచ్చేటప్పుడు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందు కు అనుగుణంగా వారిని పోలీసు అధికారుల తో ఇకమీదట సమస్యలు రాకుండా డి.ఎస్.పి షరీఫ్ చూస్తామని సానుకూలంగా స్పందించారు పోలీసు లకు అధికారులకు నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

సీఎంగా జగన్‌ను మరోసారి గెలిపిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రిగా జగన్ మరోసారి గెలిపిద్దామని వైసిపి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ లు పేర్కొన్నారు. పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీ సచివాలయ పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన వారు ఆయా ప్రాంతాలను కలిగి తిరిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాల బోర్డును ఆరు ఆవిష్కరించారు. కార్యక్రమం లో వార్డ్ కౌన్సిలర్ లు షాహిద, కాంతమ్మ , కోడి రమణ , రవి, డానియల్ బాబు, పార్టీ నాయకులు రసూల్,ఏర్వా వెంకట్ సుబ్బయ్య,జయ చాగలేటి, ,బ్యాటరీ ప్రసాద్,ఆకుల సుభాష్, గంగిరెడ్డి,నాయుడు, ఉలిమెళ్ళ చంద్ర,రఘు,చలం,సోమ రామ కృష్ణ రెడ్డి, భాష, వల్లి,కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి సచివాలయం కన్వీనర్ లు సిద్దయ్య,నిరంజన్ రెడ్డి , సోమ అరుణ,గృహ సారథులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీతో బెంబేలెత్తుతున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ తలపెట్టిన బాబు షూరిటీ భవిష్య త్తు గ్యారెంటీ లో వస్తున్న ప్రజాధరణ చూసి వైసిపి ప్రభుత్వం బెంబేలెత్తిపోతుందని తెలుగు దేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి అన్నారు. బుధవారం నగరంలోని ఐటిఐ సర్కిల్లో తన సొంత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో సూపర్ 6 ను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడంతో ప్రజలు తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పడుతుం డడంతో వైసీపీ నాయకుల్లో భయం మొదలైందని అన్నారు. వైఎస్సా ర్సీపీ రాష్ట్ర నాయకులే ప్రెస్ మీట్ లు పెట్టి తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో ను విమర్శించడం, ప్రజలను మోసం చేస్తున్నారు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2024లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయంఅన్నారు. ఈ కార్యక్రమం లో 22వ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు,రమణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పులివెందుల అభివృద్ధి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: కాంగ్రెస్ హయాంలో పులివెందుల ప్రాంతం అభివృద్ధి చెందిందని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం పులివెందుల అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనరు నజీర్అహ్మద్ అధ్యక్షతన నియోజకవ్గ స్థాయి కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టాక పులివెందుల అంతా అభూత కల్పన జరిగిందన్నారు. అదే కాంగ్రెస్ హాయంలో పూర్తయిన అభివృద్ధి పనులు ఇప్పటికీ చెక్కుచెదరలేదన్నారు. పులివెందుల కాంగ్రెస్‌కు కంచుకోట అన్నారు. ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 13సార్లు కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో యురేనియం ప్రాజెక్టు, జెఎన్‌టియు, త్రిముల్ఐటీ కళాశాల, వివిధ ప్రైవేటు పరిశ్రమలు వచ్చాయన్నారు. దీని వల్ల వేలాది మంది యువతకు అటు ప్రత్యక్షంగా ఇటు పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి లభిస్తోందన్నారు. కన్వీనరు నజీర్అహ్మద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే విజయం తప్పదన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడేందుకు కృషి చేయాలని సభ్యులకు సూచించారు. అందరూ చిత్తశుద్ధితో కృషి చేస్తే పులివెందుల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వేలూరు శ్రీనివాసరెడ్డి, ధ్రువకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉత్తన్న, తిరుపాల్ రెడ్డి, రామకృష్ణ, అమర్‌నాథరెడ్డి, మహేంద్ర, శ్రీకాంత్, సుబ్రమణ్యం, శివ, మధు, రామాంజనేయరెడ్డి, రమేష్, వెంగళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువతీ యువకులకు జీవనోపాధి

చిరుధాన్యాల విలువ జోడింపు శిక్షణ

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : స్థానిక ఏరువాక కేంద్రం, ఊటుకూరు వారు అంతర్జాతీయ చిరు దాన్యపు సంవత్సరం సందర్బంగా 22 నవంబరు, నుండి 28 వరకు వారం రోజుల పాటు చిరుధాన్యాల విలువ జోడింపుపై నైపుణ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించు చు న్నారు. ఈ కార్యక్రమ నికి ముఖ్యఅతిథిగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా.యస్. విజయలక్ష్మి పాల్గొని మాట్లాడు తూ గ్రామీణ యువత, మహిళలు, ఎలాంటి జీవనోపా ది లేని వారు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలలో వృత్తి నైపుణ్యత పెంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకా శాలు పెంపొందించు కునేందుకు మేనేజ్ హైదరా బాద్ మరియు, సమితి గుం టూరు వారి సహకా రంతో ఏరువాక కేంద్రం ద్వారా వారం రోజుల పాటు చిరుధాన్యాల విలువ జోడింపు పై నైపుణ్య శిక్షణ కార్యక్రమం చేసేందుకు ఆర్థిక సహకారం అందిం చామన్నారు. ఈ కార్యక్రమం లో ఏరు వాక కేం ద్రం కోఆర్డినేటర్ డా.టి. మురళీకృష్ణ, సస్యరక్షణ శాస్త్ర వేత్త, శిల్పకళ , రైతులు సుదర్శ న్, నాగ జ్యోతి చిరుధాన్యాల సాగు మరి యు విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, వాటి లాభాల గురించి వారి అనుభవాలను తెలియ జేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

శ్రీరుద్ర ట్రావెల్స్ ప్రారంభం !

'నవీన్'కు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక సాయినగర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నవీన్‌కుమార్‌రెడ్డి తాజాగా ట్రావెల్స్‌రంగంలోకి అడుగుపెట్టారు. అందులో భాగంగా బుధవారం వేంపల్లె నుండి ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు మీదుగా ప్రతిరోజూ హైదరాబాద్‌కు స్లీపర్ కోచ్ బస్సులను ప్రారంభించారు. ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు శ్రీపాండురంగస్వామి ఆలయం వద్ద ఇందుకు సంబందించిన కార్యాలయాన్ని కూడా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బం గా జరిగిన పూజా కార్యక్రమాలలో ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, సినీ హబ్ రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ నాగిరెడ్డి, ఎర్రగుంట్ల కు చెందిన వ్యాపార వేత్తలు తుపాకుల పవన్ కుమార్‌రెడ్డి, ఎన్.వి. రమణా రెడ్డి, విజయ్, చెమికల రమేష్ రెడ్డి, షేక్ సత్తార్, సోమిరెడ్డి, చిలమ కూరు మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సుభాష్‌రెడ్డి, జయరామక్రిష్ణారెడ్డి, దాసరి ఎల్లారెడ్డి, వెంకట రామిరెడ్డి (రాముడు) తదితరులు పాల్గొని తీర్థప్రసా దాలు స్వీక రించడం తో పాటు నవీన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ట్రావెల్స్ రంగంలో దిన దినాభివృద్ధి చెంది ఉన్నత స్థితికి చేరుకో వాలని వారు ఆకాంక్షిం చారు. ఆహుతులకు నవీన్ అల్పా హారం, తేనేటి విందు ఏర్పాటు చేశారు.

రేషన్ వాహనాలపై మోడీ ఫోటో ఉండాల్సిందే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో కలెక్టర్ వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రేషన్ వాహనాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో డిసెంబర్ 2వ తేదీ లోపు వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో మేమే 3వ తేదీ న ప్రధాని మోదీ ఫోటో ను రేషన్ వాహనాలపై వేస్తామని తెలియచేయడం జరిగిం ది.2022-2023 ఆర్థిక సంవత్సరంలో రాష్టానికి 18.49 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు అందిం చిన ధ్రువీకరణ పత్రాలు జత చేయడమై నది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.5 కోట్ల రేషన్ కార్డులలో 60 శాతం పైగా అంటే 89,24,640 కార్డులకు ఎన్ఎఫ్ ఎస్ ఏ(నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ 2013) పథకం ద్వారా ఆహార ధాన్యాలు పూర్తిగా అందుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్న అన్ని వాహనాలపై ప్రధాన నరేంద్ర మోది ఫోటో ఏర్పాటు చేయక పోవడాన్ని భారతీయ జనతా పార్టీ యువజన విభాగం తీవ్రంగా ఖండిస్తుంది. కావున ఈ ఏడాది డిసెంబర్ 2 లోపు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 9260 వాహనాలపై దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ యువజన విభాగం (బీజేవైఎం) డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్య దర్శులు బి.వి.సురేంద్ర. ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉప అధ్యక్షులు ప్రవీణ్ నాయుడు, ఓబులయ్య,ఆర్టిఐ సెల్ కన్వీనర్ మహేష్, జిల్లా ట్రెజరర్ శ్రీకాంత్, సోషల్ మీడియా కన్వినర్ సాయి ఈశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తుల వివరాలు సేకరించాలి - ఇఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఎన్నికలకు ఆటం కాలు సృష్టించే అసాంఘిక శక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి రహస్యంగా వారి వివరాలు సేకరించి సంబంధిత ఇఆర్ఓలకు గానీ, ఏఇఆర్ఓలకు గానీ ఇవ్వాలని ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వి.మల్లిఖార్జునరెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గిరీష అదేశాల మేరకు బుధవారం సాయంత్రం తహశీల్దార్ కార్యాలయం పైన సమావేశ హాలులో సెక్టార్ సిబ్బందికి జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఇవిఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.స్థానిక పోలింగ్ బూత్ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పరిచయాలు పెంచుకుంటే పూర్తి వివరాలు లభిస్తాయన్నారు. మాక్ పోల్‌కు 40 నుండి 50 మంది ఓటర్స్ ఉదయాన్నే 5-30 గంటలకే వచ్చే విదంగా కృషి చేయాలన్నారు. ఇవిఎం లపై అవగాహన కల్పించాలన్నారు. ఇవిఎం లు తీసుకొచ్చే బస్సులు రహదారిలో వెళ్ల లేని బ్రిడ్జి లేమైనా ఉన్నాయా గుర్తించాలన్నారు. పెనగలూరు తహశీల్దార్ శ్రీధరరావు, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు ఎ.శిద్దేశ్వరరావు,42 మంది సెక్టార్ అధికారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం: ఎంపీపీ రమాదేవి

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి జగన్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఎంపీపీ రమాదేవి పేర్కొన్నారు. లింగాల మండలం బోనాలగ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రాంతాలల్లో సంబవించిన కరువు పరిస్థితులు ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కడప జిల్లాలో కూడా రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ముఖ్యమంత్రి జగన్ అన్ని చర్యలు చేపట్టారన్నారు. అలాగే అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రజలు కూడా సంతోషంగా ఉన్నారని, మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్న ఆకాంక్ష కూడా కనిపిస్తోందన్నారు. అందుకే మనందరం కలిసి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు.

23న వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా లబ్ధి పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటి: సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిచే ఈ నెల 23న వర్చువల్ గా నాలుగో విడత వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫా లబ్ధిని పంపిణీ చేస్తారని జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి డి జాకీర్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న ఉదయం 10:30 గంటలకు రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో ఉన్నతాధికారుల ఆధ్వర్యం లో సీఎం లబ్ధిని పంపిణీ చేసే వర్చువల్ కార్యక్రమం ప్రసారం చేస్తారన్నారు. అర్హులైన లబ్ధిదారుల తల్లుల బ్యాంక్ అకౌంట్ కు ప్రోత్సాహకం జమ అవుతుందన్నారు. లబ్ధిదారులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శరవణం బిగ్ బజార్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం అంజాద్ బాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఇంటికి సంబంధిం చిన అన్ని రకాల వస్తువు లు నిత్యవసర సరుకులు వాటితో పాటు హెూమ్ నీడ్స్ మణిక గల క్వాలిటీతో శరవనం బిగ్ బజార్ నందు లభించునని డిప్యూటీ సీఎం అన్నారు. బుధవారం కడప నగరం నాగరాజ్ పేటలో సన్ రైస్ హాస్పిటల్ ఎదురుగా శరవనం బిగ్ బజార్ షోరూమ్ ను వారు ప్రారంభించి మీడియాతో మాట్లాడుతూ నాణ్యతతో కూడిన సరసమైన ధరలకు నగరంలో పెట్టడం ఇంత పెద్ద బిగ్ బజార్ షోరూమ్ ను అభినందనీయం అన్నారు. అనంతరం షోరూం యజమాని హసన్ మాట్లాడుతూ మా బిగ్ బజార్ లో అన్ని రకాల నిత్యవసర సరుకులు ఇంటికి సంబంధిం చిన వస్తువులు సరసమైన ధరలతో కడప నగర ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. మొట్టమొదటిగా మొట్ట మొదటిగా శర్వనం బిగ్ బజార్ ను కాలాస్త్రిలో ప్రారంభించి ఇప్పటికీ 10 బిగ్ బజార్ షో రూమ్ లో ప్రారంభిం చమన్నారు. 600 మందికి పైగా ఉపాధి కల్పిస్తూ మంచి జీతాలు ఇస్తున్నా మనీ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అన్నారు. కడప చిత్తూరు జిల్లాలలో మా షోరూములు ప్రారంభించమన్నారు. మా బిగ్ బజార్ షోరూమ్ సంద ర్శించి చిన్న పిల్లల నుండి అందరికీ అన్ని రకముల నాణ్యత తో కూడిన వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, హసన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను నట్టేట ముంచిన సీఎం జగన్: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఒక్క ఛాన్స్ అని ఓటు వేస్తే ముఖ్య మంత్రి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి అరాచక పాలన సాగిస్తూ,నిత్యావసర సరుకుల ధరలను విపరీతం గా పెంచి,సంక్షేమం పేరుతో లక్షల కోట్లు అప్పులు చేసి అడ్డంగా దోచుకుంటూ రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచుతున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష ఆరోపించారు.పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని కంసల్ వీధి,గాంధీ బజార్ లలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలన గురించి,ఆ ప్రభుత్వం వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బా రెడ్డి జనసేన పార్టీ నవీన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు న్యాయం చేయాలని నిరసన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాం కు చైర్మన్ కార్మిక వ్యతిరేక చర్యలకు విశ్రాంత ఉద్యోగుల కు జరుగుతున్న అన్యాయం పట్ల బుధవారం బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులకు నవంబర్ 1993 నుండి అమలుపర్చవలసిన కంప్యూ టర్ ఇంక్రిమెంట్‌ను కేవలం కొంతమందికి అనగా ఏప్రిల్ 2018 వరకు సర్వీస్‌లో ఉన్నవారికి మాత్రమే రిలీజ్ చేశారు. అంతకు ముందు రిటైర్ అయిన వారికి మొండిచేయి చూపారు. గ్రామీణ బ్యాంకు వ్యాపారాన్ని ఇతర బ్యాంకులు కొల్లగొడుతున ప్పటికి చైర్మన్ నిమ్మకు నీరేతినట్టు ఉన్నారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతి నిధులు, ప్రజలు, జిల్లా యంత్రాంగాలు, ఉద్యోగులు గుర్తించి తగు చర్యలు తీసుకోకుంటే బ్యాంకు ఉనికి కోల్పోవ్వాల్సి వస్తుంది. అందులో భాగంగా ఈ నెల 29వ తేదీ 5 ఉమ్మడి జిల్లాల్లోన్ని అన్ని ప్రాంతీయ కార్యాలయాలు వద్ద నిరసన ప్రదర్శనలు నిరహిస్తామని అంతేకాక డిసెంబర్ 4వ తేదీ హెడ్ ఆఫీస్ వద్ద మహా ధర్నా అన్ని జిల్లాల రిటైరీ ఉద్యోగులు, ఇతర సంస్థల కార్మిక సంఘాలతో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా నాయకులు పద్మాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, రామ్మూర్తి అధ్యక్షులు, బ్యాంకు లెవెల్ యూనిట్ నుండి వీరారెడ్డి, వెంకటరామి రెడ్డి, కేవీఎన్ కుమార్‌లు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికి ఆదర్శం

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో జగనే ఎందు కు కావా లంటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థను చూసి తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ వస్తే ఇలాంటి ప్రక్రియను కొనసా గిం చాలని ఆలోచనలో ఉన్నారన్నారు. తమిళ నాడులో స్టాలిన్ కూడా ఈ కార్యక్రమాలను చేపట్టాలనే ఉద్దేశం ఉన్నదన్నారు. మండల కన్వీ నర్ నీలకం ఠారెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాపు నేస్తం, చేయూత,వైయస్సార్ విద్యా దీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలను చేపట్టా రన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలం టీర్ ను నియ మించి నేరుగా లబ్ధిదారుల ఖాతా ల్లో నగదు జమ అయ్యే ట్లు ఏర్పాటు చేశారన్నా రు. ఈ సందర్భంగా వైఎస్ఆర్పిపి నాయకులు, కార్యకర్తలు సంక్షేమ పథకాల డాష్ బోర్డు ప్రారంభించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎకుల రాజేశ్వరి రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జానకి రామయ్య, ఎంపిటిసిలు లక్ష్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, కవి సుబ్బయ్య, టివి సుబ్బారెడ్డి, నాయకులు, నారాయణ రెడ్డి, వెంకట్, నాయబ్ రసూల్, కార్యకర్తలు, పంచా యతీ కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య, సుజాత, పాల్గొన్నారు.

చంద్రబాబు గెలుపే మా ధ్యేయం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తారని టిడిపి మాజీ ఇంచార్జ్ వివిఎస్ అమీర్‌బాబు, సీనియర్ నాయకు లు అలంఖాన్ పల్లి లక్ష్మీరెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి, జనసేన నాయకులు గౌస్లు అన్నారు. బుధవారం బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని 46, 47 డివిజన్లో మురళీ మోహన్ రెడ్డి శ్రీనివా సులు ఈశ్వరయ్య ల ఆధ్వ ర్యంలో ఇక్బాల్ రైస్ మిల్ దగ్గర నుండి ప్రారంభం చారు. గడపగడపకు కరపత్రాలు పంచుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి గా రాష్ట్రాని కి అవసర మని అనే అంశాన్ని వివరిస్తూ తిరిగారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును బెయిల్ రావడంతో రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్ల పండగ వాతావరణం ఏర్పడింద న్నారు. ప్రజల కోసం పోరాటాలు చేస్తామన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవ త్సరాల వరకు 18000 రూపాయలు 59 సంవత్స రాల నుండి 60 సంవత్సరాల వారికి సాంఘిక భద్రత పెన్షన్ నెలకు 4000 ఇచ్చేందుకు చంద్ర బాబు హామీ ఇచ్చారు. మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా మేనిఫెస్టోలో పెట్టారన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఆర్థికంగా నిలతొక్కుండే విధంగా ప్రణాళిక చేపట్టినట్లు తెలిపారు. కార్యకర్తల్లో ఉత్సాహం చూస్తుంటే చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని ఎదురు చూస్తున్నారన్నారు. రైతుల కు సంవత్సరానికి 25 వేల రూపాయలు ఇవ్వను న్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే అన్న క్యాంటీన్ తెరిచి పేదవారికి అన్నం పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాల దాసు, మాజీ నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, న్యాయవాది లింగాల శివశంకర్ రెడ్డి, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, రవిశం కర్ యాదవ్, ఇమ్రాన్, రెహమాన్, మామిళ్ళ శివ, జయరాం రెడ్డి, సలీం, మాలిక్, రెడ్డప్ప, అంజి, సుబ్రమణ్యం, శ్రీను, భద్రయ్య, మహిళా నాయకు లు స్వర్ణలత, చిప్పగిరి మీనాక్షి, నిర్మల, మల్లేశ్వరి, నాగేశ్వరి, అమరావతి, పాల్గొన్నారు.

వైసీపీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి వైఎస్ఆర్ సీపీ పార్టీ జెండాను బెస్తపల్లి మెయిన్ రోడ్డు రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు రామస్వామి రెడ్డి, జడ్పిటిసి ఇస్మాయిల్, ఎంపీపీ రాజమ్మ,మండల జెసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, కృష్ణమోహన్ రెడ్డి, స్టేట్ బిసి డైరెక్టర్ రాజు, మంత్రి శివారెడ్డి, బాబురెడ్డి , పివిన్ కాలువ ఉపసర్పంచ్ రఫీ,రాయవరం ఉపసర్పంచ్ ఆకుల శివకుమార్, జీ రెడ్డివారిపల్లి సర్పంచ్ ఆకుల శ్రీనివాసులు, శ్రీనివా సులు రెడ్డి, పెదినేని కాలువ సర్పంచ్ రాజమ్మ, మం డల సోషల్ మీడియా సల్మాన్, చింటూ, ఖాదర్ వలీ, హరి సుబ్బరామరాజు, పివిన్ కాలువ మాజీ ఎంపి టిసి రమణ, ఎంపీడీవో, సచివాలయ మరియు పోలీస్ సిబ్బంది, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వంట సామాగ్రి వితరణ

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి నామాలు గుట్ట పై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో మాల ధరించిన భక్తులకు నిత్య అన్నదానం కోసం లక్కిరెడ్డిపల్లి లోని శ్రీకాంత్ స్టూడియో , బాలాజీ ఫ్యాన్సీస్టోర్ దాతలు శ్రీకాంత్ , సురేష్ ఇల్లు బుధవారం వంట సామగ్రి నిమిత్తం దాదాపు పదివేల రూపాయల విలువ గల వంట సామాగ్రిని ఆలయ కమిటీ సభ్యులు గురుస్వామి వెంకటేష్ , కమిటీ సభ్యులు చెల్లు గంగరాజు , నాగేంద్ర , సుధీర్ ల చేతికి అందచేశారు. అనం తరం మాట్లాడుతూ మండ లంలో గాని ఇతర మండ లాల్లో అయ్యప్పస్వామి మాలా దారణ ధరించిన అయ్యప్ప భక్తులకు రెండు పూటలు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఇంటి వద్ద వసతి లేని అయ్యప్ప భక్తులు గుడి వద్దనే పూజా కార్యక్రమాలు చేసుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని అయ్యప్పస్వామి భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో సీఎం జగన్ దేశంలోనే ఆదర్శం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : అభివృద్ధి,సంక్షేమం లో దేశానికి ఆదర్శంగా నిలిచిన జగనన్న ను మరో మారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగనన్న ను, రాయచోటి ఎమ్మెల్యే గా శ్రీకాంత్ రెడ్డి నీ 2024 లో గెలిపించుకునేందుకు మనమం దరం ముక్తకంఠంతో పనిచేయాలనీ అన్నమ య్య జిల్లా ఎంపిపి ల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుదవారం అనంతపురం గ్రామంలో నిర్వహించిన ఏ.పి.కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉప మండల అధ్యక్షుడు సమరసింహ రెడ్డి ,సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి, కళ్యాణి ప్రభాకర్ రెడ్డి లతో కలిసి ఎంపిపి సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. మేలు జరిగింటేనే నాకు ఓటు వేయండి అని అడిగే ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి రాయచోటిని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తూ జిల్లా కేంద్రం చేసి, మన అందరికీ సుపరిపాలన అందిస్తున్న మహనీయుడనీ అన్నారు. మరొకసారి శ్రీకాంత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే 2024 లో మంత్రిగా మనకు మరింత సేవ చేసుకునే అవకాశం కల్పిస్తూ రాయచోటిని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షతో ప్రతి ఒక్కరం శ్రీకాంత్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. అనంతరం ఉప మండల అధ్యక్షుడు సమరసింహారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అబద్ధపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటికే 99 శాతం పూర్తి చేసారన్నారు. వెలిగల్లు కాలువల ద్వారా అనంతపురం చౌటపల్లి గ్రామాల్లోని చెరువులకు నేరు చేయడంతో రైతులు పంటలు సాగు చేసుకో అనే అవకాశం ఉండడంతో పాటు పల్లెల్లో తాగునీటి సమస్య కూడా పరిష్కారం చూపిన మన ఎమ్మెల్యేని మరొకసారి మనం అందరం ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం చౌడపల్లి గ్రామాలను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ల సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. అనంతరం ఈడిగపల్లె లోని స్థానిక మూడు రోడ్ల కుడలిలో వైఎస్ఆర్పిపి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సమరశింహ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్,గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి,సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, గద్దం కళ్యాణి ప్రభాకర రెడ్డి, జే.సి.ఎస్.మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజబాబు,మాజీ సర్పంచ్లు దుర్గయ్య, అన్నయ్య, సుబ్బరాయుడు,సొసైటీ డైరెక్టర్ రెడ్డెయ్య, వైఎస్సార్సీపీ నాయకులు ఆనంద్ విజయ్ కుమార్, లక్ష్మి రెడ్డి, చంద్ర,నారాయణ రెడ్డి, సుబ్బరాయుడు, గంగయ,అంజి,రాచరాయుడు , మోహన్,వెంకటేష్, గంగరాజు, నారాయణ, ఓబులేసు,గణేష్,గ్రామ వలంటీయర్ లు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

చింతల వారి పల్లెలో వైసిపి పల్లెనిద్ర

విశాలాంధ్ర-వాల్మీకిపురం :-ఏపీకి మళ్లీ జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి చింతల వారి పల్లె గ్రామంలో వైసీపీ నాయకులు పల్లె నిద్ర చేశారు. గ్రామస్తులతో కలిసి భోజనం గావించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలు ఎలా ఉన్నాయి, స్థానికంగా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని పలు విషయాలు చర్చించి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి, సంక్షేమం ఆయనతోనే సాధ్యం మేలు జరుగుతోంది అనే అంశాలపై ప్రజలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్ సి పి మండల అధ్యక్షుడు నీళ్ల భాస్కర, సింగల్ విండో అధ్యక్షుడు శ్రీధర్ రాయల్, స్థానిక సర్పంచ్ రవీంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రాయుడు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరల్ కేసుల సేవలపై డాక్టర్ సందర్శన

విశాలాంధ్ర-కలికిరి:-జగనన్న ఆరోగ్య సురక్ష రెఫరల్ కేసులు సేవలపై డాక్టర్ వై. ఎస్. ఆర్.ఆరోగ్య శ్రీ డి.సి.డాక్టర్ లోకవర్ధన్ పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాల ను సందర్శించడం జరిగింది. తనిఖీ లో భాగంగా గత నెలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించిన వైద్య శిబిరాలలో రెఫరల్ చేసిన కేసులు పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి 235 కాగా అందులో 155 కేసులను ఇక్కడ స్పెసిలిస్ట్ వైద్యులు పరీక్షలు చేసి చికిత్స నిర్వహించారు. మిగిలిన వారిని కూడా ఈవారాంతానికి పూర్తి చేస్తామని అన్నారు. పీలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆరోగ్య శ్రీ పథకం పరిధిలో చికిత్స పొందుతున్న రోగులను కలిసి వారికి అందుచున్న సేవలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ,టీం లీడర్ రవి,ఆరోగ్య మిత్రులు పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం జరిగేంతవరకు దశలవారీ ఆందోళనలు :సీపీఐ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గంలోని కె.వి పల్లి మండలం మఠంపల్లి గ్రామం కలికిరి వాండ్ల పల్లి లో దాదాపు 20 సంవత్సరాలు గా గుడిసెలు వేసుకుని అటవీ సంపద మీద ఆధారపడి జీవిస్తున్న గిరిజనలకు జగనన్న ఇల్లు ఇస్తామని నమ్మబలికి మఠంపల్లి గ్రామ సర్వేనెంబర్ 70/1 స్థలం చూపించి వారి గుడిసెలు వేసుకున్న తర్వాత అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం పోలీసుల చేత వారిని భయభ్రాంతులకు గురి చేసి వారు వేసుకున్న గుడిసెలను బలవంతంగా పీకించిన తాహసిల్దార్ ఇప్పుడు మండలంలో కె.వి పల్లి, గర్నిమిట్ట, మహారాజు పల్లి, గ్యారం పల్లి గ్రామాలలో ప్రభుత్వ స్థలాలు కుంటలు, చెరువు, కొండలు, వంకలు, సంబంధించిన భూములు ఆక్రమ దారులు కబ్జాలు చేసి అమ్ముకుంటున్న అధికార పార్టీ నేతలను అడ్డుకోని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, చంగన్న, వెంకటయ్య, పాపయ్య, భాస్కర, కుమార్, వెంకటరమణ, సుశీల పాల్గొన్నారు.

చంద్రబాబు మ్యానిఫెస్టో పట్ల ప్రజల నుంచి అపూర్వ స్పందన

విశాలాంధ్ర-వాల్మీకిపురం :-చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో పట్ల ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం మల్లికార్జున్రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తోటవీధి యందు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటా వెళ్లి హామీల కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు అయితే ప్రజలకు జరిగే మేలుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కోసూరి చంద్రమౌళి, మండల మైనార్టీ అధ్యక్షుడు కువైట్ సయ్యద్ బాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముని వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు బొక్క సం రామకృష్ణ, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షఫీ, కోసూరి రమేష్, మహమ్మద్ అనీఫ్, ఆదినారాయణ, ఖాదర్ వలీ, మరియు తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు నేడు పథకం బూటకం:టిఎన్ఎస్ఎఫ్



విశాలాంధ్ర-నందలూరు : నందలూరు పంచాయితీలోని అరుంధతి వాడలోని పాఠశాల నందు బుధవారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణు గోపాల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం ఒక బూటకమని, ఈ పాఠశాల నందు కనీసం మెయింటెనెన్స్ లేక పున్న పారి గోడ పడిపోవడం వల్ల స్కూల్ ఆవరణంలోకి పాములు, తేళు వచ్చి సంచరిస్తూ ఉన్నాయన్నారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్ రెడ్డి సొంత మండలం పరిస్థితి ఇలా ఉందంటే రాజంపేట నియోజక వర్గంలో ఉన్న స్కూళ్ల పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలందరూ అర్థం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేష్, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, 90వ పోలింగ్ స్టేషన్ బూతు కన్వీనర్ బూసెట్టి కిరణ్, హరి, నవీన్ పాల్గొన్నారు.

పీలేరులో వంద పడకల ఆసుపత్రి చిరకాల స్వప్నం

ప్రభుత్వ వైద్యులు అలసత్వం లేకుండా విధులు నిర్వహించండి:ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రజల చిరకాల స్వప్నం వంద పడకల ఆసుపత్రి ప్రారంభ దశకు చేరుకుందని వైకాపా ప్రభుత్వంతోనే అది సాధ్యమైందని పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా వైకాపా ప్రభుత్వంలోని శ్రీకారం చుట్టడం జరిగిందని పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక 100 పడకల ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి మండలి సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వ వైద్యులు సకాలంలో విధులను నిర్వహించాలని ఆసుపత్రికి వచ్చే వివిధ వివిధ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. పీలేరులో 100 పడకల ఆసుపత్రి త్వరలోనే ప్రారంభ దశ జరుగుతుందని ఈ నేపథ్యంలో పీలేరు పరిసర ప్రాంతాలలో ఉన్న 20 మండలాలకు ఇది ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల తమ దృష్టికి ప్రజలు అనేక ఫిర్యాదులు చేశారని అత్యవసర పరిస్థితులలో కూడా వైద్యులు తిరుపతికి పంపించడం జరుగుతున్నదని అన్నారు. పీలేరు సూపరింటెండెంట్,డాక్టర్ చంద్రశేఖం ఆధ్వర్యంలోపీలేరుప్రభుత్వఆసుపత్రిముందుకె ళుతుందని ఆయన ఆకాంక్షించారు. అలాగే పంచాయతీ రాజ్ అధ్యక్షులు,జిల్లా అభివృద్ధి మండలి సభ్యులు హబీబ్ భాషా మాట్లాడుతూ పీలేరు ప్రజల ఆకాంక్ష వంద పడగల ఆసుపత్రి కోసం వైసీపీ శ్రేణులు సంయుకంగా కలసి మంత్రి,ఎంపీ,ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వారి సహకారాలతో నేటికి ఆ కల నెరవేరిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ శాసనసభ్యులు జీవీ. శ్రీనాథ్ రెడ్డి, సర్పంచ్ జీనత్ షఫీ, వైసీపీ నాయకులు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ అసిస్టెంట్ల ఉద్యమ కార్యాచరణకు సిద్ధంకండి

గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు

విశాలాంధ్ర-పీలేరు:-గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా తలపెట్ట దలచిన ఆందోళనకు సిద్ధం కావాలని గ్రామ,వార్డు సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు సాంబ శివ ,జిల్లా ప్రెసిడెంట్ రెడ్డి రాజు ఒక ప్రకటనలో పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా గ్రామ, వార్డు గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి అవినీతి రహితంగా, నేరుగా, త్వరితగతిన ప్రజలకు సేవలందాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల నందు19 శాఖల ఉద్యోగులను నియమించి వారి ద్వార ప్రజలకు మెరుగైనటువంటి సేవలను అందించేందుకుగాను నూతన వ్యవస్థను తీసుకు వచ్చిందని వారన్నారు. సచివాలయ ఉన్నతాధికారులు ఇందులో పనిచేస్తున్న 18 శాఖల ఉద్యోగుల పనితీరును పర్యవేక్షిస్తూ వారి సమస్యలను కూడా తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉన్నారని అయితే ఒక్క ఎనర్జీ అసిస్టెంట్లను విస్మరించి వారి బ్రతుకులను గాలిలో దీపాలుగా మార్చివేస్తున్నారని వారన్నారు. విద్యుత్ సంస్థలు సచివాలయ ఉద్యోగుల కన్నా ఏ ఒక్క రూపాయి కూడా అదనంగా ఎనర్జీ సెక్రటరీలకు చెల్లించడం లేదని వారన్నారు. వారి యొక్క విధానాల ప్రకారం వారి ఉద్యోగులకు ఇచ్చే ఇతర అలవెన్సులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అవి ఇవ్వకుండా విద్యుత్ ఉద్యోగులు సకాలంలో ప్రజలకు సర్వీసును అందించకపోతే వేసే ఫైన్ మాకు వేస్తూ మా జీతాల నందు కోతలు మాత్రం విధిస్తున్నారని వారు ఆపోయారు. ఇప్పటికైనా సచివాలయ వ్యవస్థ మమ్మల్ని సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని లేదా విద్యుత్ సంస్థలోని ఉద్యోగులకు అమలు చేస్తున్న పాత సర్వీస్ రూల్స్ నే అమలు చేసి విద్యుత్ ఉద్యోగులుగా నన్న గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.

ఒంటిమిట్టకు చేరిన అయోధ్య అక్షింతలు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఒంటిమిట్టకు అయోధ్య రామ మందిరం నుండి అక్షింతలు బుధవారం చేరాయి. ఆర్ఎస్ఎస్ నేత వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను ఒంటిమిట్ట మండల పరిధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు ఉంచారు. వారు మాట్లాడుతూ అక్షింతలకు ప్రతిరోజు ఉదయము సాయంత్రము శ్రీరామ జయజయ రామ అంటూ 11సార్లు పూజ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు, సి.గె భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇన్చార్జ్ మనోహర్ బాబు, పత్తి సుబ్బరాయుడు, గజ్జల శీను, లక్ష్మి రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా వాలంటీర్ వ్యవస్థ

విశాలాంధ్ర -సిద్ధవటం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందని జెడ్పీటీసీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ నీలకంఠా రెడ్డిలు అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామపం చాయతీలో ఆంధ్రప్రదేశ్ కి జగనే సీఎం ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం బుధవారం సర్పంచ్ అవ్వారు జానకి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమంలో ఎంపిటి సిలు లక్ష్మీరెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మాధవరం -1 మాజీ సర్పం చ్ మేకపాటి సుబ్బారెడ్డి, పెద్దపల్లి మాజీ సర్పంచ్ కెవి సుబ్బయ్య, టివి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

విశాలాంధ్ర-కలికిరి:- అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని సిడిపిఓ భారతి అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. బుధవారం ఐసిడిఎస్ వాల్మీకిపురం ప్రాజెక్ట్ ఇందిరమ్మ కాలనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. అంగన్వాడి అభివృద్ధి కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రీ ప్రైమరీ శిక్షణ మరియు వారికి పోషణ అందించడం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా నోడల్ ఆఫీసర్ నాగరాజు, టెక్నికల్ డిఆర్పి గోపి, అంగన్వాడి కార్యకర్తలు హాజరయ్యారు.

అయోధ్యకు మన ఇంటి ప్రసాదం

విశాలాంధ్ర-వాల్మీకిపురం:- జనవరి 22న అయోధ్య యందు నెలకొల్పిన రామ మందిర ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మన ఇంటి ప్రసాదం ప్రతి ఇంటి నుండి పిడికెడు బియ్యం సేకరించి చేరవేయడం జరుగుతోందని సమర సత సేవ సంఘం సభ్యులు తెలిపారు. బుధవారం ధర్మ పదం పడమర పొలిమేర ఆలయంలో సంస్థ ఆధ్వర్యంలో హిందూ ధార్మిక సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని 16 గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. హోమం, పూజా కార్యక్రమాలతో పాటుసంకీర్తనలుఆల పించారు. జైశ్రీరామ్ నామస్మరణతో ఆలయ ప్రాగణం మార్మోయింది. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నందలూరుకి రామాలయ అక్షింతలు

విశాలాంధ్ర-నందలూరు :: నూతనంగా అయోధ్యలో నిర్మిస్తున్న రామాలయం నందు విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణములలో ఉపయోగించిన అక్షింతలను భారతదేశమంతా పంచి పెట్టాలని ఉద్దేశ్యంతో బుధవారం నందలూరుకు అక్షింతలను పంపించడం జరిగింది. ఈ అక్షింతలను నందలూరు బస్టాండ్ నందు అశేష జనవాహిని మధ్య స్వీకరించి శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయమునకు తాటి సుబ్బ రాయుడు, వలిమి రాదా మరియు కృష్ణవేణిలు భక్తిశ్రద్ధలతో శిరస్సు మీద ఉంచుకొని నగర సంకీర్తనగా ఊరేగింపుగా తీసుకొని, సౌమ్యనాథ ఆలయములో భద్రపరిచారు. ఈ కార్యక్రమం ఆనందం అఖిల్ నాయన పల్లి జయన్న, సి .వీ. రవీంద్ర రాజు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు యంబలూరు నార సింహస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై. నరసింహ, చంద్ర, సుబ్రహ్మణ్యం, అంజి, పవన్, నితిన్, సతీష్ లక్ష్మన్న పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల ప్రాంతీయ కార్యాలయంలో నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుంద రరెడ్డి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి యాసిన్, ఆర్థిక కార్యదర్శి శేషారెడ్డి గౌరవ అధ్యక్షులు సుబ్బారెడ్డి ఉపాధ్య క్షులు సీతారామిరెడ్డి, ప్రసాద్, తిరుపతిరెడ్డి, ఆదిశేషారెడ్డి, కార్యదర్శులు బాలయ్య, రోశయ్య ఉమ, జిల్లా కౌన్సిల్ గోపాల్రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటసుబ్బన్న పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర – బి.కొత్తకోట: విశాలాంధ్ర మండల కేంద్రంలోని బి.కొత్తకోట కస్తూరిబా పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ. బాల్యవివా హాలు జరిపిం చిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు జరిపిస్తే జరిగే అనర్థాల ను గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకూడదని 18 సంవత్సరాల వయసు వచ్చేంతవరకు అమ్మాయిల కు వివాహం చేయకూడదని తెలిపారు. బాల్య వివాహాలు జరిపిస్తే జరిగే నష్టాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు హిజాద్ ప్యారి,గౌరీ దేవి,ఉమెన్ కానిస్టేబుల్ సరిత, జిఎం ఎస్.కె సరిత, కస్తూరిబా ఇన్చార్జ్ ఎస్. ఓ. బి. రేవతి ,కేజీబీవీ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల రారాజు జగన్మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-గుర్రంకొండ: సంక్షేమ పథ కాల రారా జు జగన్మోహన్ రెడ్డి అని బుధవారం మండలం లోని నడిమి కండ్రిక సచివాలయంలో ఆర్.బి.కె చైర్మన్ జయచంద్రారెడ్డి జెడ్పిటిసి సమీన్ ముక్తి యార్ మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా బడుగు బలహీన మైనార్టీ సంక్షేమ దృష్టిలో ఉంచుకొని నవ రత్నాలను రాష్ట్ర తీసుకు వచ్చారని అనేక పథకాల తో నేడు రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నా రు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ నాగేంద్ర పంచాయతీ కార్యదర్శి మరియు నాయ కులు ప్రభాకర్ వెంకటేష్ వాలంటీర్లు పాల్గొన్నారు

ఘనంగా శ్రీరామ అక్షింతల శోభా యాత్ర

విశాలాంధ్ర – కమలాపురం : అయోధ్య శ్రీ రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలు ఊరేగింపు కార్యక్రమాన్ని బుధవారం స్థానిక రామసేవకులు ఆధ్వర్యంలో ఘనంగాశ్రీరామ అక్షింతల శోభ యాత్ర బుధవారం సాయంత్రం 4 గంటల సమయం నుండి శివాలయం నగరంలోని రైల్వే గేట్ సమీపంలో ఉన్న శ్రీ రామాలయం వరకు అత్యంత శోభాయమాయంగా ఘనంగా "ఊరేగింపు "కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రత్యేక వాహనంలో స్వామివారి అక్షింతలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు అనంతరం వేద పండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్ ఎస్ ఎస్ సభ్యులు హిందూ ధర్మ ప్రచార సభ్యులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాంప్రసాద్ టీటీడీ సభ్యుడు చంద్రశేఖర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు రెడ్డి సురేష్ గురుస్వాములు రామసేవకులు, రామభక్తులు, తదితరులు పాల్గొన్నారు.



ఔట్సోర్సింగ్ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : డిసెంబరు 10వ తేదీన విజయవాడలో జరగబోవు ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ మహాసభను విజయవంతం చేయాల ని ఔట్సోర్సింగ్ అన్నమయ్య జిల్లా చైర్మన్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో ఏపీ మోడల్ స్కూల్ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి కలిసి రాష్ట్రంలో హౌస్ కీపింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయనకు వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తు న్న హౌస్ కీపింగ్ సిబ్బందితో సమావేశమై వారు మాట్లాడారు రెగ్యులర్ ఉద్యోగుల కంటే ఒక గంట అదనంగా పనిచేస్తున్నప్పటికీ ప్రభు త్వం మాత్రం సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఇంతవరకు పట్టించుకోలేదని ఔట్సోర్సింగ్ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో మహాసభ ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరు హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో హౌస్ కీపింగ్ ఉద్యోగుల సమస్యల గురించి ప్రభుత్వానికి వివరిస్తామని ఆయన తెలిపారు అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను జీతాలు పెంచి కాంట్రాక్టు పద్ధతి లోకి మార్చాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి భద్రత కల్పించాలని కోరుతామని వారు తెలిపారు ఉద్యోగ సీనియారిటీ పరిగణములకు తీసుకొని వార్షిక ఇంక్రిమెంటు ఇవ్వాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామ్మూర్తి నాయక్ జనరల్ సెక్రెటరీ నాగరాజు ట్రెజరీ నాగరాజు జాయింట్ సెక్రెటరీ పద్మ నాభం వెంకటరమణ ఉమామహేశ్వరి హుస్సేన్ సాబ్ పేరయ్య వసంతకుమారి పెద్దక్క తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బాబు షూరిటీ భవిష్యత్కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 3వ డివిజన్లో వడ్డెర కాలనీలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి, కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డిలు ఇంటింటికీ తిరిగి టీడీపీ పథకాలను వివరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోనే మహిళల కు న్యాయం జరిగిందని అన్ని రంగాల్లో మహిళలకు పెద్ద పేట వేసింది తెలుగుదేశం పార్టీయే నన్నారు. కడప వడ్డెర కాలనీలో ఎటువంటి సదుపాయాలు లేవని, ప్రతి వీధి చూస్తే రోడ్లు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయన్నారు. కడప ఎమ్మెల్యే నగరంలో నెలకొన్న సమస్యలు గాలికి వదిలేశాడన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన స్కీమ్ లు అన్ని వైఎస్ఆర్సిపి పార్టీ దొంగతనం చేస్తున్నారన్నారు. నగరంలో విస్మరిం చిన సమస్యలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తామన్నారు. టిడిపి ప్రభుత్వంలో కట్టించిన టిడ్కో ఇళ్లకు వైఎస్సార్సీపీ రంగులు వేశార న్నారు. టిడ్కో ఇళ్లు చంద్రబాబు నాయుడు శ్రమ అని, అన్యాయాలను, అరాచకాలను అడ్డుకుంటామని ప్రజలకు అండగా ఉంటామ న్నారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ స్థానికులు రామకృష్ణ, శీను, సుబ్బయ్య, భాస్కర్, వికాస్ హరి, జిలానీ బాషా, శివారెడ్డి, సుబ్బారాయుడు, పవిత్ర, వర ప్రసాద్, సురేష్, రవి, కృష్ణ రెడ్డి, మోహన్ రెడ్డి, రెడ్డయ్యయాదవ్ తదితరుల నాయకులు, పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి జరగాలంటే తిరిగి ఆయనే సీఎం కావాలని అప్పుడే మన రాష్ట్రం అభివృద్ధి జరిగి పది మందికి ఉద్యోగాలతో పాటు ఉపాధి దొరుకుతుందని మండల బీసీ నాయకులు కోనరాచపల్లె మాజీ సర్పంచ్ కరి మల భాష అన్నారు. బుధవారం ఆయన ఒంటి మిట్టలో విశాలాంధ్ర విలేకరితో చరవాణిలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టు చేశారని ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడు అన్ని కులాలను, మతాలను సమపాళ్లలో చూసి అందరినీ అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజంపేట టీడీపీ అభ్యర్థి బత్యాల చెంగల్రాయుడును భారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇస్తామని ఆయన జోష్యం చెప్పారు.

స్వాస్థ్య హాస్పిటల్స్ నందు స్విమ్స్ పింక్ బస్ వైద్య శిబిరం



విశాలాంధ్ర- మదనపల్లి రూరల్ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆసుపత్రి ఆధ్వర్యంలో, మద నపల్లె నక్కలదిన్నె సత్సంగ్ ఫౌండే షన్ వారి స్వాస్థ్య హాస్పిటల్స్ నందు ప్రత్యేకించి మహిళల కోసం 148వ పింక్ బస్ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాన్ని బుధవా రం క్యాంపును ప్రారంభించి నట్లు స్విమ్స్ మెడికల్ సూపరిం టెండెంట్ డా॥ రామ్ తెలియ జేశారు. ఈ పింక్ బస్ కార్యక్ర మం ద్వారా మహిళల ఆరోగ్యం ప్రధానాం శంగా భావించి మహిళల కు ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకై మహిళా వైద్య సిబ్బందిచే నిర్వహి స్తున్న రీజన్ చైర్ పర్సన్-6, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పి.ఎం. రాజశేఖర్ రెడ్డి అభ్యర్థన మేరకు నిర్వ హిం చడం జరిగింది అని తెలిపారు. ఈ పింక్ బస్ క్యాంపును ఎ. డా॥ వెంక టరమణ న్యూరో సర్జరీ బెంగుళూరు, ప్రియం వద, ఆర్. ఎం.ఓ. స్వా స్థ్య హాస్పిటల్, డా॥ ఈశ్వర్ రెడ్డి, సత్సంగ్ ఫౌం డేషన్ సభ్యులు పింక్ బస్ ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మదన పల్లి ఎం. ఎల్.ఏ నవాబ్ బాషా , సత్సంగ్ ఫౌం డేషన్ సేవా సంస్థ వ్యవ స్థాపకులు శ్రీ ఎం , డా॥ మహీజ, డా శ్రీనిధి. డా, రమ్య డా. జి. సా యి శ్రీ. డా,దివ్య తుల్లాని యని, డా॥ చం దు ప్రి య, మధుబాబు, శ్వేత, ఎ.డి.(పిఆర్) వి. రాజ శేఖ ర్, , శ్రీమతి నాగ భూషణమ్మ, స్విమ్స్ వైద్య సిబ్బంది, ఎం.ఎస్. డబ్ల్యు పాల్గొన్నారు.

24న రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: ఈనెల 24 వ తేదీ శు క్రవారం మిత్ర పక్షం జనసేన, బీసీ కుల సంఘాల నాయకులు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర యాదవ్ తెలిపారు. బుధవారం టిడిపి రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి యాలగిరి దొరస్వామినాయుడు, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసిధర్ నాయుడు, నాయీ బ్రాహ్మణ సాధికారత నాయకులు ప్రభాకర్, బెస్తా సాధికారత నాయకులు ముంబాయి దుర్గ, శాలివాహన సాధికారత నాయకులు శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రౌండ్ టేబుల్ సమావేశానికి సిపిఐ, సిపిఎం, బియస్పీ తోపాటు అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం పలికామన్నారు. ఈ సమావేశంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కొత్త టెక్నాలజీ కంప్యూటర్పై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సైబర్ సెక్యూరిటీ విభాగము వారు అత్యాధునిక టెక్నాలజీ తో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ను ఆవిష్కరిం చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. కళాశాల అడ్వైసర్ బి.వి. కృష్ణరావు చేతుల మీదుగా ల్యాబ్ ను ఆవిష్కరించారు. ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ రంగం లో దిన దినము ఎన్నో నూతన సాఫ్ట్వేర్ లు ఉద్భవిస్తున్నాయని, అవి వేగంగా కంప్యూటర్ లో రన్ అవడానికి మాములు కంప్యూటర్లు పనికిరావని, ఈ నూతన టెక్నాలజీ తో కూడిన కంప్యూటర్లు అవసరమని ఆయన అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం లో విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ యంత్రాంగంతో అడ్డుకోవడం దుర్మార్గం : సిపిఐ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు: ప్రజా సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు పోకుండా రెవిన్యూ అధికారులు పోలీసు యంత్రాంగంతో అడ్డుకోవడం దుర్మార్గం అని సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ రామకృష్ణ దేవర, సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షు లు ఎం.జయ రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఓబుల వారిపల్లి మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ, సిపిఎం మండల కార్యదర్శి పెంచల య్య ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్న య్య, సిపిఎం మండల కార్యదర్శి పెంచలయ్య, డిహెచ్ పిఎస్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మడగలం రోజమ్మ, తిరుపాలయ్య, కుప్పం నరసింహులు, సిపిఎం నాయకులు శివరామరాజు, వెంకట రమణ, బాలిరెడ్డిపల్లి దళితులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయం ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-కొండాపురం: మండలం లోని లావనూరు గ్రామం లో కోదండరాముడు ఆల యం పున: ప్రతిష్ఠ కార్య క్రమంలో జమ్మలమడుగు శాసనసభ్యులు డా.సుధీర్రెడ్డి పాల్గొన్నారు. మొదటగా అక్కడ ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో గ్రామస్తులతో కలిసి పాల్గొన్నా రు. కొబ్బరికాయ కొట్టి ఆలయం నిర్మాణనకు భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణనకు నిధులు మంజూరు చేయించినందుకు గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంత రం ఆయన కొండాపు రంలోని టీ అంగడి నందు ప్రజలతో టీ త్రాగుతూ స్థానిక సమస్యల గురించి ఆరాతీశారు. ఈ కార్యక్ర మంలో వైకాపా మండల కన్వీనర్ చౌటిపల్లె జగదీష్రెడ్డి, పి.అనంత పురం పెద్దిరెడ్డి, కొండాపురం రామాంజల్ రెడ్డి, వినోద్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: కరువు కోరల్లో చిక్కి విలవిలలాడు తున్న రాయలసీమ రైతుల ను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపతిముర్ముకు టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి విన్నవించారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తికి విచ్చేసిన ద్రౌపతి ముర్మును బుధవారం రామగోపాల్‌రెడ్డి కలుసుకుని ఘన స్వాగతం పలికారు. అనంతరం సీమ దుర్భిక్ష పరిస్థితులను తో కూడిన వివరాలను ఆయన వినతి పత్రాన్ని సమర్పిం చారు. రామ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతుకు ప్రధానమైన ఖరీఫ్, రబీ రెండు సీజన్లు రైతులను నిరుత్సాహానికి గురిచేశా యన్నారు. రబీలో ఇంత వరకు పదును వర్షాలు లేవన్నారు. దీంతో బుడ్డ శనగ సాగించాలనుకున్న రైతుకు నిరాశ ఎదురైం దన్నారు. ప్రభుత్వం కూడా కడప జిల్లాను కరువు ప్రాంతంగా గుర్తించలే దన్నారు. కరువు విషయంలో సత్వరం జోక్యం చేసుకునే విధంగా చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని వినతిపత్రంలో కోరినట్లు రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఉపాధ్యాయులలో ప్రజ్ఞ పాఠవాల ను పెంచి విద్యార్థు లలో భాషా నైపుణ్యాల వృద్ధికి ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు ప్రధాన భూమిక పోషిస్తాయని శిక్షణా కార్యక్రమాల బాధ్యులు, స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్.రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. సర్కిల్ కాంప్లెక్స్ పరిధిలోని ఎర్రగుంట్ల, వీరపునాయునిపల్లె మండ లాలకు చెందిన తెలుగు, ఆంగ్ల ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలు బుధ వారం జరిగాయి. మం డల విద్యాధికారి శివప్రసాద్, కన్వీనర్ గా, కోఆర్డినేటర్‌గా ఈ కార్యక్రమానికి వ్యవహరిస్తున్నారు. ఎర్రగుంట్ల మండలం నుండి 26 మంది వీరపునాయునిపల్లె మండలం నుండి 19 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఉపాధ్యాయులు ప్రభుకుమార్, శివగురువయ్య, మోహన్, శ్రీనివాసులు రీసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని ఎగువపల్లి వద్ద 9 కోట్ల 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి బుధ వారం ఉదయం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఎ ఇబ్బందులు వచ్చినా పరిష్కరించడానికి ముందు ఉంటానన్నారు. ఎపి టూరిజం డైరెక్టర్ మండల కన్వీనర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి,సిఐ టి.మధుసూధన్ రెడ్డి,,ఎస్ఐ.శ్రీకాంత్ రెడ్డి, ఓబులవారిపల్లి సర్పంచ్ నూక జయపాల్ రెడ్డి,,వైస్ ఎంపిపి గూడూరు గౌరి శంకర్ రాజు, వైసిపి సీనియర్ నాయకులు ఒజి శ్రీనివాసులు రెడ్డి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ సుంకేసుల రఫీ, కాంట్రాక్టర్ పిచ్చిరెడ్డి,గల్లా శ్రీనివాసులు, దామర్ల గణేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి గౌరీదేవి మహోత్సవాలు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో వెలసిన గౌరీదేవి ఆలయంలో అమ్మవారికి గురువారం నుంచి మహోత్సవాలను నిర్వహించనున్నట్లు బలిజసంఘం నాయకులు కుల్లాయప్ప, కటిక చంద్ర, చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 27వ వరకు అమ్మవారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తారన్నారు.ప్రతియేటా కార్తీకమాసంలో అమ్మవారికి ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయతీగా వస్తోందన్నారు. గురువారం నుంచి గౌరీదేవి మహోత్సవాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.

సజ్జల వెంటనే రాజీనామా చేయాలి

మీడియా సమావేశంలో బత్యాల ధ్వజం

. విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వ సలహాదారులుగా ఉంటూ ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ సబ్జెక్టు తెలియకుండా సైబర్ క్రైమ్ కు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి లింకు పెట్టి మాట్లాడుతూ ప్రజలకు తప్పుడు సమాచారం అందించిన ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వెంటనే రాజీనామా చేసి రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు గారు డిమాండ్ చేశారు. బుధవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో బత్యాల మాట్లాడుతూ అధికార పార్టీలో ఉంటూ ప్రతిపక్షాలు ఎప్పుడు ఏం చేస్తున్నారు వారు ఎప్పుడు మేనిఫెస్టోలను ఏ సందర్భంగా విడుదల చేశారనే విషయాలను కూడా తెలుసుకోకుండా మీడియా సమావేశం నిర్వహించి ఇష్టం వచ్చినట్లు తెలుగు దేశం పార్టీ నాయకులపై మేనిఫెస్టో పై మాట్లాడటం దారుణం అన్నారు.తెలియకుంటే తెలుసు కోవాలి కానీ ఇలా మాట్లాడితే ఊరికే ఉండమని హెచ్చరించారు. ఆరు నెలల క్రితం రాజమండ్రిలో జరిగిన మహానాడులో తమ పార్టీకి సంబంధించిన మినీ మేనిఫెస్టోను విడుదల చేసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ మ్యానిఫెస్టోను పక్కాగా అమలు చేస్తామని వారికి రిజిస్ట్రేషన్ చేసి బాండు ఇస్తున్నామని చెప్పారు.ఇది తెలుసుకోకుండా ఇంటింటికి వెళ్ళి ఆధార్ నెంబర్ అడుగు తున్నారు, ఓటీపీలు తీసుకుంటున్నారు అని అబద్దపు మాటలు మాట్లాడటం అన్యాయం అన్నా రు. తెలుగుదేశం పార్టీ వారు రాజంపేటలో ఏదైనా తప్పు చేసి ఉంటే దమ్ముంటే సైబర్ కేసులు పెట్టాలని దుయ్య పట్టారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట టిడిపి శ్రేణులు నిలబడి సబ్జెక్టు తెలియని సజ్జల వెంటనే రాజీనామా చేయాలని నినాదాలు ఇచ్చారు.

నవరత్నాల ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ 99%శాతం లబ్ది: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 99 శాతం రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూరేలా చేశారని రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు పెద్దినేనికాలువ గ్రామ సచివాలయంలో "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే"-"మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా "సంక్షేమ పథకం బోర్డు"ను ఆవిష్కరించారు. 31,కోట్ల 79,లక్షల 60,వేల 512/- రూపాయలు పెద్దినేనికాలువ గ్రామ సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు చేకూర్చే విధంగా మన ప్రభుత్వం పాలన సాగిందన్నారు.అర్హత ఉన్న ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులకు, రైతులకు,చిరు వ్యాపారస్తులకు, పూర్తి పారదర్శకంగా కుల, మత, ప్రాంత, వర్గ, పార్టీలు తేడా లేకుండా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని గత ప్రభుత్వంలో పిల్లల చదువులకోసం తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం వడ్డీలకు నగదు తీసుకొని అప్పులకు గురై కుటుంబం భారం ఇబ్బందికరంగా ఉండేదని. ఇప్పుడు మన ప్రభుత్వం జగనన్న కార్పొరేట్ స్కూలుకు దీటుగా విద్యార్థులకు బుక్స్, యూనిఫామ్, షూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న గోరుముద్ద, పౌష్టికమైన ఆహారం అందించడం విద్యార్థులకు చాలా ముఖ్యం అని మన గురించి జగనన్న ఇంతగా ఆలోచిస్తున్నారు కాబట్టే మరలా మన "ఆంధ్రప్రదేశ్ కి జగనే మళ్ళీ కావాలంటూ", మా నమ్మకం నువ్వే జగనన్న" అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో జే.సి.ఎస్ కన్వీనర్ మరియు మండల అధ్యక్షులు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనన్నే ఎందుకు కావాలి గ్రామ వాలంటీర్లకు కిట్లను అందిం చడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామస్వామి రెడ్డి జడ్పిటిసి ఇస్మాయిల్, ఎంపీపీ రాజమ్మ, పెదినేని కాలువ ఉప సర్పంచ్ రఫిక్‌పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో నియంత పాలన కొనసాగి స్తున్నారని ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. హత్య అభియోగంపై కడప సెంట్రల్ జైల్లో ఉన్న ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డితో కలిసి ప్రవీణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడా రు. చెయ్యని నేరానికి వైసిపి నేతల అరాచకాలను ప్రశ్నించినందుకు నాపై 17 కేసులు నమోదు చేయిం చారని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని, తనలో ఎందుకు కేసులు పెట్టి, జైలుకు పంపుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పొద్దుటూరు ను అవినీతి, దౌర్జన్యం, మట్కా, గుట్కాల కు కేరాఫ్ గా మార్చారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన, ఎన్నిసార్లు జైలుకు పంపిన తాను భయపడే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పొద్దుటూరు శాంతి, భద్రతల కోసం నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు. ఇరువురు ఘర్షణ పడితే, తాను కత్తి ఇచ్చి పంపాలని చేసిన నమోదు చేయించి జైలుకు పంపారన్నారు. రాచమల్లుకు నేనంటే ఎందుకు అంత భయమని, కోర్టుల్లో వాయిదాలకు కూడా రాచ మల్లు రావడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. నన్ను వేధించడానికి రాచమల్లు చేసిన వృధా సమయం ప్రజల సమస్య లపై సమయాన్ని ఉపయో గించి ఉంటే కొన్ని సమస్య లైనా తీరేవని చెప్పారు. సిమెంట్ పరిశ్రమ నిర్మించారా, కేసీ కెనాల్ కు నీరు ఇచ్చారా, పేదలకు ఇస్తామన్న ఇంటి స్థలాలు ఇచ్చారా అని ఆయన నిలదీశారు. 20 24 లో రాచమల్లు రాజకీయ చరిత్ర తిరగబడుతుందని, అప్పుడు ఆయన పరిస్థితి ఏమిటో తెలుస్తుందని ఆయన హెచ్చరించారు. ముందుగా జైలు నుండి విడుదల అవుతున్న ప్రవీణ్ కుమార్ రెడ్డికి పొద్దుటూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, కడప టిడిపి నేతలు జైలు గేటు వద్ద ఘన స్వాగతం పలికారు.

టీటీడీ కళ్యాణమండపం నిర్మాణ పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: పట్టణంలో రూ 3.50కోట్ల నిధులతో చేపట్టిన టి డి కళ్యాణమండపం నిర్మాణపు పనులును డిసెంబర్ లోగా పూర్తి చేయాలని టి టి డి సిఈ నాగేశ్వర రావు కు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. పనులును నాణ్యతగా,త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, టి టి డి డిఈ నాగరాజు, డిజైనర్ డిఈ వాసు, ఏఈ రవికుమార్, మండల జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకటరమణ రెడ్డి, కాంట్రాక్టర్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు గౌతమ్ స్కూల్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రం లోని గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి అభిషేక్(9వ తరగతి) జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం శింటొ ఇమ్మానె యుల్, సైజు థామస్ లు తెలిపారు.ఈ నెల 21 వ తేదీన కర్నూల్ లో జరిగిన అండర్ -17 విభాగంలో రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని వారు తెలిపారు. విద్యార్థి అభిషేక్ మహా రాష్ట్రలోనూ పూనే లో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

27న లింగాల కుడికాల్వకు నీటి విడుదల

విశాలాంధ్ర-లింగాల: ఈ నెల 27వ తేదీన లింగాల కుడికాల్వకు నీటిని విడుదల చేయనున్నట్లు ఎంపీపీ రమాదేవి తెలిపారు. లింగాల కుడికాల్వను బుధవారం ఆమె వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటలకు నీటి తడులను అందించేందుకు చిత్రావతి బ్యాలెన్సింగ్ నుంచి లింగాల కుడికాల్వకు నీరు అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారన్నారు. రబీ పంటలకు నీరందించి ఆదుకుంటామని ఆమె వెల్లడించారు. కుడికాల్వ డీప్కట్ల పనులు కూడా పూర్తిచేశారన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్ట మల్లేశ్వరాలయంలో బుధవారం అయ్యప్ప, శివమాల దారణ చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాయకుడు కడియాల లక్ష్మీనారా యణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమాన్ని వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి మనోహర్‌రెడ్డి, లింగాల మండల ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డిలు ప్రారంభించారు.